

పారిశ్రామిక వెలుగులు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న హోం మంత్రి వంగలపూడి అనిత, పాల్గొన్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా తదితరులు

జిల్లా సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- స్వర్ణాంధ్ర -2047 సాధనే లక్ష్యంగా ముందుకు
- అన్నివర్గాలకు మేలు చేయడమే లక్ష్యం
- పారిశ్రామిక ప్రగతితో వేలాదిమందికి ఉపాధి
- స్వాతంత్ర్య వేడుకల్లో హోం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత

అనకాపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు జిల్లాలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించి వేలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ మహనీయులు, దేశభక్తులు వీరోచిత పోరాటాలు, నిస్వార్థ త్యాగాలతో స్వేచ్ఛా భారతావనిని మనకు అందించారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. వారి ఆశయాల బాటలో కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పునరంకితం కావాలన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో సుపరిపాలన సాగుతోందని, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా ప్రగతిపథంలో నడిపిస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలతో రైతులకు బాసటగా నిలిచామన్నారు. జిల్లాలో 2.43 లక్షల మంది రైతులకు రూ.161.45 కోట్లు పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. జిల్లాలో రూ.4.5 కోట్లతో సాగు యంత్రాలు, డ్రోన్‌లను అందిస్తున్నామని తెలిపారు. ఉద్యాన పంటల అభివృద్ధికి రూ.13.44 కోట్లతో ప్రణాళిక అమలుచేస్తున్నామన్నారు. పశు సంవర్థకశాఖ ద్వారా 2025-26లో 7.61 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తి లక్ష్యంగా సాగుతున్నామని వివరించారు. ప్రతి మహిళను లక్షాధికారిని చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, డ్వాక్రా సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధికి గొర్రెలు, కోళ్ల పెంపకం చేపట్టనున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ, ఉద్యాన, డ్వామా, విద్యాశాఖ ద్వారా పచ్చని వనాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నీటి యాజమాన్య సంస్థ ద్వారా జిల్లాలో 2.7 లక్షల వేతనదారులకు 82.91 లక్షల పనిదినాలు కల్పించి, రూ.234.7 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశామన్నారు. రహదారులు లేని 23 గిరిజన ఆవాసాలకు రూ.125.08 కోట్ల అంచనాలతో పనులు చేపడుతున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సుమారు 15,462 మంది గర్భిణులు, బాలింతలకు టేక్‌హోం రేషన్ అందిస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న హోం మంత్రి అనిత



భరత మాత వేషధారణలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



థింసా నృత్యం చేస్తున్న కశింకోట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు



ప్రథమ బహుమతి సాధించిన రవాణా శాఖ శకటం

బీసీలకు అధిక ప్రాధాన్యం

జిల్లాలో 9,252 సఖి, యువ కిశోర వికాసం గ్రూపుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం బీసీలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, బీసీ, కాపు, ఈబీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కులాల్లోని 2,265 మందికి ఉచితంగా కుట్టు శిక్షణ అందించి, వారి ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నామన్నారు. సూపర్ 6 పథకాల్లో భాగంగా దీపం-2 కింద జిల్లాలో తొలి విడత 3.23 లక్షల మందికి గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. రెండో విడత 3.4 లక్షల మందికి సిలిండర్లు అందాయన్నారు. జిల్లాలో విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా ఎన్టీఆర్ వైద్యసేవ కింద 4,331 మందికి వివిధ రకాల చికిత్సలు అందించి ఆస్పత్రులకు రూ.8.37 కోట్లు చెల్లించామన్నారు. తల్లికి వందనం పథకం కింద జిల్లాలో రెండు లక్షల మందికి రూ.257.18 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి ఆవాసానికి కొళాయి ఏర్పాటుకు రూ.255.24 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. రోడ్ల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో 1,734 కిలోమీటర్ల పొడవున సీసీ రోడ్లు వేశామన్నారు. సాగునీటి వనరుల అభివృద్ధికి రూ.17.26 కోట్లతో 48 పనులు చేపట్టినట్టు వివరించారు.

సాగుకు అండగా...

పోలవరం ఎడమ కాలువ పనులు ప్రగతి దశలో ఉన్నాయన్నారు. ఎన్టీఆర్ జలాశయ మిగులు పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, త్వరలోనే చేపడతామన్నారు. జిల్లాలో పీఎంజీఎస్‌వై కింద 62,498 ఇళ్లకు గాను 32,823 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్త్రీశక్తి పేరుతో రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. జిల్లాలో నాలుగు అన్నా క్యాంటీన్‌లలో ప్రతిరోజు 4,300 మందికి రూ.5కే భోజనం ... మిగతా 6వ పేజీలో

ఆయకట్టుకు ఊపిరి

కూటమి ప్రభుత్వం ముందుచూపు



ఎలమంచిలి సమీపంలోని సాగునీటి కాలువలో పుష్కలంగా ప్రవహిస్తున్న సాగునీరు

- కాలువల్లో పూడికతీత పనులతో మేలు
- సాగునీటితో కళకళలాడుతున్న వైనం
- నర్సాపురం ఆనకట్ట నుంచి పుష్కలంగా సరఫరా
- రైతుల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

ఎలమంచిలి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):

ఆయకట్టు ఊపిరి పీల్చుకుంటోంది. కూటమి ప్రభుత్వం చొరవతో కాలువల్లో చేపట్టిన పూడికతీత పనుల కారణంగా కాలువల ద్వారా పుష్కలంగా సాగు నీరు ప్రవహిస్తుండడంతో పంటలకు భరోసా లభించింది. దీంతో వేలాది మంది రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదేళ్ల పాటు సాగునీటి రంగాన్ని పట్టించుకోకపోవడంతో కాలువలు తుప్పలు, చెత్త చెదారంతో నిండిపోయాయి. ఫలితంగా నీరు ప్రవహించే మార్గం లేక పంటలు ఎండిపోయి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కూటమి అధికారంలోకి రావడంతోనే సాగుకు మేలు చేకూరింది.

కశింకోట మండలం నర్సాపురం ఆనకట్ట ద్వారా జంపపాలెం కాలువ నుంచి ఎలమంచిలి మండలంలోని సుమారు రెండు వేల ఎకరాల ఆయకట్టు రైతులు ఆధారపడి ఉన్నారు. గతంలో సాగునీటి కాలువల పరిస్థితి దుర్భరంగా ఉండడంతో సాగు చేయాలంటేనే ఆందోళనకు గురయ్యేవారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే కాలువల్లో పూడికతీత పనులు చేపట్టింది. ఎలమంచిలి ప్రాంతంలో పనులకు సుమారు రూ.6 లక్షలు మంజూరు చేయడంతో నీటిపారుదల శాఖ ఆదేశాలతో సాగునీటి సంఘం అధ్యక్షుడు దాడి చంద్రశేఖర్, రైతుల సహకారంతో శరవేగంగా పూడికతీత పనులు చేపట్టారు. జంపపాలెం నుంచి ఎలమంచిలి వరకూ యంత్రాల సాయంతో పూడిక తొలగించారు. దీంతో ఆనకట్ట నుంచి ఎలమంచిలి వరకూ సాగునీరు పుష్కలంగా ... మిగతా 6వ పేజీలో

ఎస్ఐ ఈశ్వరరావుకు 14 రోజులు రిమాండ్

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన పట్టణ ఎస్ఐ డి.ఈశ్వరరావుకు ఎస్‌పీఈ అండ్ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారని ఏసీబీ డీఎస్పీ బీవీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. రఘురాంకాలనీలోని ఒక వ్యక్తి దుకాణం తాళాలు ఇవ్వడానికి ఎస్ఐ ఈశ్వరరావు రూ. 50వేలు లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీకి పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం విశాఖ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఈశ్వరరావుకు ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారని, దీంతో అతడిని సెంట్రల్ జైలుకు తరలించామని డీఎస్పీ వివరించారు.

హ్యాపీ జర్నీ!

మహిళలకు ఇకపై ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉచితం

- 5 రకాల బస్సుల్లో అవకాశం
- ఎక్కడినుంచి ఎక్కడికైనా, ఎంత దూరమైనా ప్రయాణం చేసే అవకాశం
- అనకాపల్లిలో 'స్త్రీశక్తి' పథకం ప్రారంభించిన హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత
- వివిధ ప్రాంతాల్లో పథకానికి ఎమ్మెల్యేలు, కూటమి నేతల ప్రారంభోత్సవం



అనకాపల్లిలో స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత ప్రయాణం బస్సును ప్రారంభిస్తున్న మంత్రి అనిత, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, తదితరులు

(అనకాపల్లి/ టౌన్, ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్)

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే 'స్త్రీశక్తి' పథకం జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం ఆర్టీసీ డిపోల పరిధిలో శుక్రవారం పండగ వాతావరణంలో ప్రారంభమైంది. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అనకాపల్లి ఆర్టీసీ డిపో వద్ద ఉచిత బస్సుకు జెండా వూపి ప్రారంభించారు. బస్సులో పలువురు మహిళలకు మంత్రి స్వయంగా జీరో టిక్కెట్ అందజేశారు. అనంతరం అదే బస్సులో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి, కూటమి నేతలతో కలిసి మంత్రి కొప్పాక బ్రిడ్జి వరకు ప్రయాణించారు.

ఎలమంచిలి ఆర్టీసీ బస్టాండ్‌లో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ చలపతిరావు ఉచిత బస్సులను ప్రారంభించారు. కొద్ది దూరం బస్సులో ప్రయాణించారు. నర్సీపట్నం 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ ఉచిత ప్రయాణ బస్సును ప్రారంభించారు. కె.కోటపాడులో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాడుగుల బస్టాండ్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ పి.అప్పలరాజు, చోడవరంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఉచిత బస్సులను ప్రారంభించారు. కూటమి నాయకులతో కలిసి సబ్బవరం వరకు బస్సులో ప్రయాణించారు. అనకాపల్లి నుంచి సబ్బవరం వరకు మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు ప్రయాణించారు. ఎన్నికల ముందు కూటమి నేతలు ... మిగతా 6వ పేజీలో



ఎలమంచిలిలో మహిళలకు జీరో ఫేర్ టికెట్ ఇస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

ఘాట్‌రోడ్లలోనూ ఉచిత ప్రయాణం

సీటింగ్ కెపాసిటీ మేరకే అనుమతి - 6లో

గ్రామీణ మహిళలకు మేలు



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం గ్రామీణ మహిళలకు ఎంతో మేలు చేస్తుంది. మహిళలకు గౌరవం కల్పిస్తూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం గొప్ప విషయం. పనులు చేసుకునే గ్రామీణ మహిళలకు ఇది వరం. ప్రయాణ చార్జీలు మిగలడంతో కుటుంబానికి ఆసరా అవుతుంది.

- పెదపాటి రమణమ్మ, సోమన్నపాలెం, ఎలమంచిలి మండలం

ఇది ప్రభుత్వ కానుక



ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన కానుక. ప్రయాణ ఖర్చుల భారం తప్పుతుంది. ఫలితంగా వెంట వచ్చే పిల్లలకు చిరుతిండి అందిస్తాం. ప్రతినెలా మిగిలిన ఆదాయం కుటుంబానికి తోడ్పడుతుంది. ఎన్నికల హామీని అమలుచేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు.

- వి.సూర్యకుమారి, డీఎల్ పురం, అనకాపల్లి మండలం

చిరుద్యోగులకు వరం




మాది రావికమతం. చోడవరం వెలుగు కార్యాలయంలో చిరుద్యోగం చేస్తున్నా. రావికమతం నుంచి చోడవరం వచ్చి వెళుతున్నాను. చంద్రబాబు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం వల్ల నాకు రోజూ రాను పోనూ రూ.60, మెట్రో అయితే రూ.80 వరకూ చార్జీలు మిగులుతాయి. నెలకు రూ.1,800 ఆదా అవుతుంది. చిరుద్యోగులకు ఇది ఓ వరం. కూటమి ప్రభుత్వానికి ఎంతగానో రుణపడి ఉంటాం.

- అర్లి రామలక్ష్మి, రావికమతం

నూకాంబికకు గాజుల అలంకరణ

ఉత్తరాంధ్రుల కల్పవల్లి అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని శుక్రవారం గాజులతో విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి వివిధ రంగుల గాజులతో అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈవో కేఎల్ సుధారాణి, ఆలయ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీను భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. - అనకాపల్లి టౌన్, ఆంధ్రజ్యోతి



గాజుల అలంకరణలో నూకాంబిక అమ్మవారు

బుచ్చెయ్యపేటలో ఉద్రిక్తత

యువకుడి మృతిపై ఐతంపూడి గ్రామస్థుల ఆందోళన

- పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నాకు సన్నద్ధం
- పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన

బుచ్చెయ్యపేట ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):

చోరీ కేసులో అరెస్టు చేసిన ఓ యువకుడు కొద్ది రోజుల కిందట గడ్డిమందు తాగేశాడు. విశాఖ కేజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ... మిగతా 6వ పేజీలో



బుచ్చెయ్యపేటలో ధర్నా చేస్తున్న మృతుడి బంధువులు


అచ్యుతాపురం ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాకు ఎమ్మెల్యే వందనం


రాంబిల్లి మండలం మామిడివాడ వైసీపీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ధర్మశ్రీ, చిత్రంలో కన్నబాబు


మునగపాక సచివాలయం వద్ద జరిగిన వేడుకల్లో సర్పంచ్ దిమ్మల అప్పారావు, తదితరులు

వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


ఎలమంచిలి టీడీపీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు తదితరులు

ఎలమంచిలి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, టీడీపీ కార్యాలయం వద్ద రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణత్యాగంతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. వారి ఆశయ సాధనే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. అలాగే, పట్టణంలోని తులసీనగర్ ఉన్నత పాఠశాలలో మునిసిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బోదెపు గోవింద్, లక్కవరం పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ కొలుకులూరి విజయ్‌బాబు, బ్యాంకు సీఈవో శివరామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మునిసిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ రమాకుమారి, కమిషనర్ ప్రసాదరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో నాయకులు గొర్లె నానాజీ, ఆదిమూర్తి, రాజాన సూర్యనాగేశ్వరరావు, రాజాన నారాయణమ్మ, దంట్ల స్వామి, కరణం రవికుమార్, రాము పాల్గొన్నారు

అచ్యుతాపురం మండలంలో...

అచ్యుతాపురం: స్వాతంత్ర్య వేడుకలను మండలంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. అచ్యుతాపురంలోని ఎంపీ డీవో, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ప్రధానంగా స్నేహభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. అలాగే, అచ్యుత విద్యా సంస్థలు, జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, బీజేపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. గాయత్రి పాఠశాల వద్ద కరస్పాండెంట్ ధర్మిరెడ్డి నాయుడుబాబు, ప్రశాంతి విద్యా సంస్థల వద్ద చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల వద్ద ఆయా అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఈ వేడుకలను జరిపారు. నాయకులు బైలపూడి శ్రీరామదాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు, పీలా తులసీరామ్, డ్రీమ్స్ నాయుడులతో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు

మునగపాక మండలంలో...

మునగపాక : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇక్కడి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, మునగపాక సచివాలయం వద్ద సర్పంచ్ దిమ్మల అప్పారావు, పీఏసీఎస్ వద్ద చైర్ పర్సన్ విల్లూరి నూకనర్సింగరావు, వైసీపీ కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్ జెండాను ఎగురవేశారు. మరిన్ని కార్యాలయాలు, విద్యాలయాల్లో ఈ వేడుకలను జరిపారు.

రాంబిల్లి మండలంలో...

రాంబిల్లి : మండలంలోని గ్రామ గ్రామాన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాల్లో ఈ వేడుకలు మిన్నంటాయి. వెంకటాపురం జనసేన కార్యాలయం, కొత్తూరు హైస్కూల్‌లో ఎమెల్యే సుందరపు విజయకుమార్, మామిడివాడ వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ ఎలమంచిలి నియోజకవర్గం కన్వీనర్ కరణం ధర్మశ్రీ, రాంబిల్లి మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యుడు ధూళి నాగరాజు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీలార్ శ్రీనివాసరావు, పోలీస్టేషన్‌లో సీఐ నర్సింగరావు జెండాను ఎగురవేశారు.

సందడిగా స్త్రీ శక్తి పథకం ప్రారంభం


జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్, చిత్రంలో ప్రగడ తదితరులు

ఎలమంచిలి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళల కోసం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం పట్టణంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ ఆవరణలో శుక్రవారం రాత్రి కోలాహల వాతావరణంలో ప్రారంభమైంది. ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో మహిళలకు అత్యున్నత స్థానం, గౌరవం కల్పించింది మన రాష్ట్రంలోనే అన్నారు. మహిళాభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. ఏడాది పాలనలో ఎన్నెన్నో విజయాలు సాధించినట్టు చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ చలపతిరావు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు వంటి విజనరీ ఉన్న నాయకుడు వల్లే సాధ్యమన్నారు. అనంతరం యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, మునిసిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ లాలం భవానీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం కేటాయించిన రెండు బస్సుల్లో నేతలతో పాటు ప్రయాణికులు ఎక్కడంతో మరింత సందడి నెలకొంది. ఎమ్మెల్యే విజయ్‌కుమార్, ప్రగడ నాగేశ్వరరావులు కండక్టర్ అవతారం ఎత్తి ప్రయాణికులకు టిక్కెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ గౌరీ, కూటమి నాయకులు రాజాన సన్యాసినాయుడు, పిల్లా శ్రీను, గొర్లె నానాజీ, బొద్దపు శ్రీను, కొఠారు సాంబ, రాజాన నారాయణమ్మ, కొలుకులూరి విజయ్‌బాబు, కరణం రవి, ఊటకూటి రమేష్, కొఠారు శ్రీను తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో ఉద్రిక్తత

... 5వ పేజీ తరువాయి

మృతిచెందాడు. దీంతో యువకుడి మృతికి కారకులను అరెస్టు చేయాలంటూ ఐతంపూడి గ్రామస్థులు ఆందోళనకు దిగడంతో బుచ్చెయ్యపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని ఐతంపూడి గ్రామానికి చెందిన ముచ్చకర్ల కృష్ణమూర్తి (24)ని పోలీసులు గతంలో ఓ చోరీ కేసులో అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. బెయిల్‌పై వచ్చిన యువకుడు తీవ్ర మనస్తాపానికి గురై గడ్డి మందు తాగేశాడు. కుటుంబసభ్యులు కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. తనను అన్యాయంగా కేసులో ఇరికించారని, దీనికి ఇద్దరు పోలీసులు, గ్రామానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తులే కారణమంటూ మృతుడు ఓ లేఖ రాసి ఇచ్చాడని బంధువులు చెబుతున్నారు. వారికి మద్దతుగా గ్రామస్థులు నిందితులను అరెస్టు చేయాలని బుచ్చెయ్యపేట పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు సిద్ధమవడంతో గ్రామం మధ్యలో బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మృతదేహాన్ని ఐతంపూడి గ్రామ శివారులో ఉంచి, అతడి బంధువులు ధర్నా చేస్తున్నారు.

సంతోషిమాత ఆలయంలో విశేష పూజలు



ఎలమంచిలి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద గల సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటా పౌర్ణమి తరువాత వచ్చే శుక్రవారం అమ్మవారి జయంతిని ఇక్కడ ఘనంగా జరుపుతుంటారు. పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడంతో అర్చకులు కుంకుమ పూజలను చేయించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


ఎస్.రాయవరం ఎంపీడీవో కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ గోవిందరావు


నక్కపల్లి రెవెన్యూ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రత్నం


కోటవురట్ల రెవెన్యూ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ తిరుమలబాబు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాయకరావుపేట నియోకవర్గం పరిధిలోని అన్ని మండలాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు.

పాయకరావుపేట/పాయకరావుపేట రూరల్/కోటవురట్ల/నక్కపల్లి/ఎస్.రాయవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పాయకరావుపేట మండలంలో ఎంపీపీ ఇసరపు పార్వతి, జడ్పీటీసీ సభ్యులు లంక సూరిబాబు ఎంపీడీవో కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో ఎ.జయప్రకాశరావు తహశీల్దార్ ఎస్ఏ.మహేశ్వరరావు, ఎంఈవోలు కె.రమేశ్, కేఎస్.గాంధీ, మండల పరిషత్ కార్యాలయం ఏవో వర్మ, ఆర్ఐ త్రినాథ్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ ఉషశ్రీ జాతీయ జెండా ఆవిష్కరించారు. వైసీపీ నాయకులు ధనిశెట్టి బాబూరావు, జగతా శ్రీను పాల్గొన్నారు. మంగవరంరోడ్డులోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఎం.మల్లీశ్వరి, టీడీపీ నేతలు పెదిరెడ్డి చిట్టిబాబు, యాళ్ల వరహాలబాబు, హెచ్ఎం భవానీ పాల్గొన్నారు. శ్రీప్రకాష్ విద్యా సంస్థల్లో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ వీవీఎస్ఎస్.భానుమూర్తి జెండా వందనం చేశారు. శ్రీరాంపురం పీఏసీఎస్ చైర్‌పర్సన్ చిక్కాల శ్రీను, టీడీపీ మండల అధ్యక్షుడు చించలపు ప్రదీప్, గెడ్డం కన్నబాబు, గెడ్డమూరి శ్రీనువాసరావు, చేపల తాతాజీ, సర్పంచులు గెడ్డం సుజాత, గెడ్డమూరి నీలవేణి, మంచాల సునీత, గారా కృష్ణప్రసాద్, సఖిలేటి రాము, పన్నీరు పాపారావు ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే కోటవురట్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సింగంపల్లి అప్పలనాయుడు జెండా ఎగురవేశారు. తహశీల్దార్ తిరుమలబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈవోలు రామారావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ సరితదేవి, ఎస్ఐ రమేశ్, జెడ్పీటీసీ సిద్దాబత్తుల ఉమాదేవి, పలు పార్టీల నాయకులు పెట్ల లింగంనాయుడు, జానకి శ్రీనివాసరావు వేడుకల్లో పాల్గొన్నారు.


పాయకరావుపేటలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ పార్వతి, అధికారులు

నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో సీతారామరాజు పెదబోదిగల్లం హెచ్ఎం జయశ్రీ వేడుకల్లో పాల్గొన్నారు.

ఎస్.రాయవరం తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన జెండా వందనం కార్యక్రమంలో ఎంపీపీ కేసుబోయిన వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, తహశీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ విభీషణరావు, కొరుప్రోలు పీఏసీఎస్ వద్ద చైర్‌పర్సన్ గుర్రం రామకృష్ణ చేతుల మీదగా జాతీయ జెండా ఆవిష్కరించారు. గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ఎస్.వెంకటరాజు పాల్గొన్నారు.


ఎర్రకోటలో జరిగిన వేడుకలకు హాజరైన పెట్టుగొళ్లపల్లి సర్పంచ్ ప్రశాంతి, నరసింహమూర్తి

మండలంలోని పెట్టుగోళ్లపల్లి గ్రామ సర్పంచ్ అల్లు వెంకట ప్రశాంతి, నరసింహమూర్తి దంపతులు శుక్రవారం ఢిల్లీ ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ దృశ్యాన్ని తిలకించారు. ఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్ చేతుల మీదగా సర్పంచ్ వెంకట ప్రశాంతి జ్ఞాపిక అందుకున్నారు. ఈ వేడుకల్లో పాలానం సంతోషంగా ఉందని ప్రశాంతి చెప్పారు.

చెక్కపై పిల్లన గ్రోవి



నక్కపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి ఈ నెల 16న శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా చెక్కపై నెమలి పింఛం, పిల్లన గ్రోవి తయారు చేశారు. ఇందుకోసం సుమారు గంట సమయం పట్టిందని ఈ సందర్భంగా దార్ల రవి తెలిపారు.

పారిశ్రామిక వెలుగులు

... 5వ పేజీ తరువాయి

అందిస్తున్నామని తెలిపారు. ఉచిత ఇసుక విధానంతో ఆరంగంలోని కార్మికులకు మేలు జరిగిందన్నారు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక పీ4 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సామాజిక అభివృద్ధికి సహకరించాలన్నారు. జిల్లాలో గణనీయంగా పారిశ్రామికాభివృద్ధి జరుగుతోందని 130 భారీ, మెగా పరిశ్రమలను రూ.45 వేల కోట్లతో స్థాపించామన్నారు. ఇప్పటికే 71 వేల మందికి ఉపాధి లభించిందని, మరో 2.88 లక్షల కోట్ల పెట్టుబడులతో 44 భారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయన్నారు. గత ఏడాది జిల్లాలో రూ.207.87 కోట్ల పెట్టుబడులతో 5,999 సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పారన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలనే నినాదంతో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు కృషి జరుగుతోందన్నారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాల శకటాలను, స్టాళ్లను మంత్రి తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, డీఆర్వో సత్యనారాయణరావు, ఆర్డీఓలు షేక్ ఆయిషా (అనకాపల్లి), వీవీ రమణ (నర్సీపట్నం), గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, అర్బన్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన


కొత్తూరు: స్వాతంత్ర్య వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. రవాణా శాఖ శకటానికి ప్రథమ బహుమతి లభించగా, డీఆర్‌డీఏ శకటానికి ద్వితీయ బహుమతి, పౌర సరఫరా, ఫుడ్ సేఫ్టీ, వెయిట్స్ అండ్ లీగల్ మెట్రాలజీ, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్, పశు సంవర్థక శాఖ, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖల శకటాలను తృతీయ బహుమతులు లభించాయి. చిన్నారులు వివిధ వేషధారణలతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఆయకట్టుకు ఊపిరి

... 5వ పేజీ తరువాయి

ప్రవహిస్తోంది. జంపపాలెం, ఎలమంచిలి, రామారాయుడుపాలెం, సోమలింగపాలెం, కొత్తపాలెం, కట్టుపాలెం, ధర్మవరం ప్రాంతాల్లోని రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వం చొరవతో సాగునీటి రంగానికి పూర్వవైభవం వచ్చిందని పలువురు ఆయకట్టు రైతులు వాపోతున్నారు.

ధైర్యంగా సాగుచేస్తాం



-గొలగాని సన్యాసినాయుడు. ఆయకట్టు రైతు

సాగునీటి కాలువ ఏళ్లుగా చెత్తతో నిండి పొలాలకు నీరందక ఇబ్బందులు పడ్డాం. కూటమి ప్రభుత్వం ముందుగానే పూడికతీత పనులు చేపట్టింది. ఆనకట్ట నుంచి పుష్కలంగా పొలాలకు సాగునీరు చేరుతోంది. ధైర్యంగా వ్యవసాయ పనులు చేపట్టా. రైతులంతా ఆనందంగా ఉన్నాం.

ఘాట్‌రోడ్లలోనూ ఉచిత ప్రయాణం


ద్వారకా బస్‌స్టేషన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఘాట్ రోడ్లలో రాకపోకలు సాగించే బస్సుల్లో కూడా స్త్రీశక్తి పథకం వర్తింపజేసేందుకు ప్రభుత్వం శుక్రవారం ఈ నిర్ణయం తీసుకుని, అన్ని జిల్లాల ఆర్టీసీ అధికారులకు ఉత్తర్వులు జారీచేసింది. శనివారం మొదటి షెడ్యూల్ నుంచి అమలు చేయాలని పేర్కొంది. ఘాట్‌రోడ్డులో ప్రయాణించే బస్సుల్లో సీటింగ్ కెపాసిటీ మేరకే ప్రయాణికులను అనుమతించాలని, అంతకు మించి డిమాండ్ ఉంటే అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించింది. విశాఖ రీజియన్‌లో సింహాచలం, యారాడ, కైలాసగిరి, పాడేరు, అరకు, భద్రాచలం ఘాట్ రూట్లలోకూ పథకం వర్తిస్తుందని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ వెల్లడించారు.

హ్యాపీ జర్నీ

... 5వ పేజీ తరువాయి

ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు పథకాన్ని అమలుచేయడంతో మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అనకాపల్లిలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన అనంతరం ఆర్టీసీ డీపీటీవో వి.ప్రవీణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి అనిత మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్త్రీశక్తి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఐదు రకాల బస్సుల్లో ప్రయాణం ఉచితమన్నారు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేసే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి స్త్రీశక్తి పథకాన్ని అమలుచేశారన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి, డీపీటీవో ప్రవీణ, మహిళా కండక్టర్, డీఎస్పీ శ్రావణిని ఎమ్మెల్యే కొణతాల సత్కరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి


మృతి చెందిన యువకుడు

పాయకరావుపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తుని ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని తుని-గుల్లిపాడు మధ్య శుక్రవారం గుర్తుతెలియని యువకుడు మృతి చెందినట్టు జీఆర్పీ ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 25 ఏళ్ల వయస్సు ఉండే ఈ యువకుడు గుర్తు తెలియని రైలు నుంచి ప్రమాదవశాత్తూ జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్టు భావిస్తున్నామన్నారు. మృతుడి శరీరంపై నలుపు రంగు జర్కిన్ ఉందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రి మార్చురీ రూమ్‌లో భద్రపరిచామని ఆయన తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు తుని ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ లేదా సెల్ నంబర్ 94916 19020లో సంప్రదించాలని ఆయన కోరారు.

అడ్డరోడ్డులో ఓవర్ లోడ్ లారీల పట్టివేత

ఎస్. రాయవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడ్డరోడ్డు వద్ద శుక్రవారం అధిక బరువుతో వెలుతున్న మూడు లారీలను పట్టుకున్నట్టు ఎస్ఐ విభీషణరావు తెలిపారు. నర్సీపట్నం వైపు నుంచి బంగారమ్మపాలెం ఎస్ఏజెడ్‌కు రాయి ప్రయాణిస్తున్న ఆరు టిప్పర్ లారీలను అడ్డరోడ్డు వద్ద తనిఖీ చేయగా, వీటిల్లో మూడు లారీలు అధిక బరువు కలిగి ఉన్నాయని చెప్పారు.


అనకాపల్లిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో చిన్నారుల థింసా నృత్యం


వేడుకల్లో ద్వితీయ బహుమతి పొందిన డీఆర్‌డీఏ శకటం


తృతీయ బహుమతి పొందిన పౌరసరఫరాల శాఖ శకటం


ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌కు మెడల్ అందజేస్తున్న హోంమంత్రి అనిత


రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఎస్పీ తుహీన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డీఆర్‌వో సత్యనారాయణ, హౌసింగ్ హెడ్ శ్రీనివాసరావు, ఎస్‌డీసీ మనోరమ, నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణ, అనకాపల్లి ఆర్డీవో షేక్ ఆయిషా, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రంజిత్, సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ జయప్రకాశ్, జిల్లా అటవీ శాఖాధికారి శామ్యూల్ (ఎడమ నుంచి కుడి వైపు). చిత్రంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఉన్నారు.


మంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న మెప్మా పీడీ సరోజిని, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ ఏడీ ఎం.శ్రీనివాస్, డ్వామా పీడీ పూర్ణిమాదేవి, జిల్లా రిజిస్ట్రార్ మన్మథరావు, జిల్లా రవాణా శాఖాధికారి మనోహర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ రామస్వామి, ఏపీఎంఐపీ డీఎంఐవో జీపీ లక్ష్మి, సమగ్ర శిక్షా ఈఈ నరసింహారావు, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ రమేశ్, డిప్యూటీ లేబర్ కమిషనర్ వసంతరావు (ఎడమ నుంచి కుడి వైపు)

ఉత్తమ అధికారులకు అవార్డుల ప్రదానం


తుమ్మపాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 422 మంది అధికారులు అవార్డులను అందుకున్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఈ అవార్డులను అందజేశారు. అనకాపల్లి ఎస్పీ తుహిన్‌సిన్హా, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అవార్డులను అందుకున్నారు. అలాగే, అనకాపల్లిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ కలెక్టర్లు వైఎస్‌వీకేజీఎస్ఎల్ సత్యనారాయణ, ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి, వై.శ్రీనివాసరావు , కె.మనోరమ, షేక్ ఆయిషా, నర్సీపట్నంలో విధులు నిర్వహిస్తున్న వి.వి. రమణ ఈ అవార్డులు పొందారు. అలాగే, డాక్టర్ ఐ.రంజిత్ (ఎన్టీఆర్ వైద్య సేవ), జీవీ లక్ష్మి (డీఎంఐఓ, అనకాపల్లి), పీవీ ముకుందరావు ఈఈ (ఏపీపీసీబీ) ఏపీఎస్ రాణి (డీసీవో, అనకాపల్లి), డాక్టర్ ఆర్.జయప్రకాష్ (ఏపీసీ సమగ్రశిక్ష), డీవీ నరసింహరావు (ఈఈ సమగ్ర శిక్ష), ఎ.రమేష్ (ఈఈ ఏపీఈడబ్ల్యూఐడీసీ), డీఏ నాయుడు (ఈఈ ఏపీఎంఐఎస్ఐడీసీ), ఎం. శామ్యూల్ (డీఎఫ్ఓ), కె.వసంతరావు (డిప్యూటీ లేబర్ కమిషనర్), ఎన్. సరోజిని (ప్రాజెక్టు డైరెక్టర్, ఎంఈపీఎంఏ), ఎం.శ్రీనివాస్ (డిస్ట్రిక్ట్ మైన్స్ అండ్ జువాలజికల్ ఆఫీసర్), ఆర్.పూర్ణిమాదేవి (ప్రాజెక్టు డైరెక్టర్, డ్వామా), జి.మనోహర్ (డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్), ఏఎస్ఏ రామస్వామి (ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్), జి. మంగవేణి (అసిస్టెంట్ ట్రైబుల్ వెల్ఫేర్ ఆఫీసర్), ఎ.త్రినాథం (ఎస్ఈ, వాటర్ రీసోర్స్ డిపార్టుమెంట్), పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. షణ్ముఖరావు, వి.బాలసూర్యం, (ఈఈ, వాటర్ రీసోర్స్ డిపార్టుమెంట్, నర్సీపట్నం), బీజేఎస్‌పీ రాజు (మున్సిపల్ కమిషనర్, ఎలమంచిలి), జె.సురేంద్ర (మున్సిపల్ కమిషనర్, నర్సీపట్నం), ఎన్. గోవిందరావు (డీఎస్‌డీవో, స్కిల్ డెవలప్‌మెంట్, అనకాపల్లి), సీహెచ్. లచ్చన్న (డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్, ఏపీసీఏన్ఎఫ్), కె.వీరభద్రరావు (డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్), అదేవిధంగా ఎం.జయశ్రీ (డిప్యూటీ తహసీల్దార్), ఎ.రామారావు (తహశీల్దార్, చోడవరం), భమిడి చిన్నికృష్ణ (తహశీల్దార్, సబ్బవరం, ఎల్.రామారావు (తహశీల్దార్, నర్సీపట్నం), ఎ.వేణుగోపాల్ (తహశీల్దార్, నాతవరం), వై.శ్యామ్‌కుమార్ (డిప్యూటీ తహసీల్దార్, అచ్యుతాపురం), అనిల్‌కుమార్ పులిపాటి (అడిషినల్ ఎస్పీ), పి.అప్పలరాజు (సీఐ, చోడవరం), ఆర్.ధనుంజయ్ (ఎస్ఐ, కె.కోటపాడు), పి.మనోజ్‌కుమార్ (ఎస్ఐ, కశింకోట), పి.శ్రీనివాసరావు (డీఎస్పీ, నర్సీపట్నం), కె.కుమారస్వామి (సీఐ, నక్కపల్లి). టి.శ్రీదేవి (ఏడీ అగ్రికల్చర్, నర్సీపట్నం), కె.నాగసాయిబాబు (డిస్ట్రిక్ మేనేజర్, ఏపీఎస్ఎస్‌డీసీ, అనకాపల్లి), బి.భాస్కరరావు (అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్, చోడవరం), కె.వి.రమణమూర్తి (ఆర్ఏఆర్ఎస్ సీనియర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్, అనకాపల్లి), ఎండీ ఎ.మహాదుద్దీన్ (ఏఓ, అనకాపల్లి), అలాగే, సీహెచ్.మీనా కేతనరావు (ఏపీఈపీడీసీఎల్ డిప్యూటీ ఈఈ, అనకాపల్లి), బి.కనకారావు (డిప్యూటీ ప్రాజెక్టు ఇంజినీర్, పరవాడ) మంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. వీరితో పాటు మరి కొందరికి అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొణతాల


సబ్బవరం జూనియర్ కళాశాలలో జెండాకు ఎమ్మెల్యే పంచకర్ల వందనం


పరవాడ సింహాద్రి ఎన్టీపీసీలో జరిగిన వేడుకల్లో ప్రసంగిస్తున్న సీఈడీ సమీర్‌శర్మ


జోనల్ కార్యాలయం వద్ద మహాత్మునికి విగ్రహానికి పూలమాల వేస్తున్న జడ్పీ చక్రవర్తి


సబ్బవరం న్యాయ విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తున్న వీసీ సూర్యప్రకాశరావు

మువ్వన్నెల జెండా రెపరెపలు

▸▸ వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు ▸▸ త్యాగధనుల పోరాట పటిమను కీర్తించిన వక్తలు


కలెక్టరేట్ వద్ద జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, చిత్రంలో జేసీ జాహ్నవి, డీఆర్‌వో సత్యనారాయణరావు తదితరులు

అనకిపల్లి టౌన్/ అనకాపల్లి కలెక్టరేట్/కొత్తూరు/ తుమ్మపాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కర్మాగారాలు, ప్రైవేటు సంస్థలతో పాటు పలు చోట్ల జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుహిన్‌సిన్హా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో షేక్ ఆయిషా, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో జడ్పీ కె.చక్రవర్తి, రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ సచ్చి నివాస్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో ఏడీఆర్ డాక్టర్ సీహెచ్. ముకుందరావు, అనకాపల్లి కోర్టులో పదవ అదనపు జిల్లా జడ్జి నరేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎం. శ్రావణి, టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ టీవీ విజయ్‌కుమార్, మసీదు వీధిలోని జామియా మసీదు వద్ద అధ్యక్షుడు పీఎస్ఎస్ హుస్సేన్ జాతీయజెండాను ఎగురవేశారు. టీడీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, ఉడ్‌పేటలో హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్‌లో గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, రింగురోడ్డులోని వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, డైట్ కళాశాలలో చైర్మన్ దాడి రత్నాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా అనకాపల్లి రింగురోడ్డులోని జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. అనకాపల్లి రూరల్ జిల్లాలో అనేక కంపెనీలు వస్తున్నాయని, దీనివల్ల వేల సంఖ్యలో యువతకు ఉద్యోగావకాశాలు కలగనున్నాయన్నారు. ఎంపీ సీఎం రమేష్ క్యాంపు కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. రూరల్ పోలీసు స్టేషన్‌లో సీఐ జి.అశోక్‌కుమార్, ఎస్ఐ జి.రవికుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనకాపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గొర్లి సూరిబాబు, సీపీఐ కార్యాలయం వద్ద ఆ పార్టీ జోనల్ కార్యదర్శి తాకాశి వెంకటేశ్వరరావులు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలో తుమ్మపాల, మార్టూరు, బవులవాడ, మామిడిపాలెం, కొండుపాలెం తదితర గ్రామ సచివాలయాల వద్ద జెండాలను గ్రామ నాయకులు ఆవిష్కరించారు.

కశింకోట మండలంలో...

కశింకోట : స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఇక్కడి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్.తిరుమలరావు, పోలీసు స్టేషన్ ప్రాంగణంలో సీఐ అల్లు స్వామినాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే, మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ వేడుకల్లో ఆయా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరవాడ మండలంలో...

పరవాడ : మండల వ్యాప్తంగా శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో రమేష్‌నాయుడు, సర్పంచ్ శిరపురపు అప్పలనాయుడు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.నాగరాజు జెండాను ఎగురవేశారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయాల వద్ద ఈ వేడుకలను జరిపారు.

సింహాద్రి ఎన్టీపీసీకి చెందిన దీపాంజలినగర్ సాధన క్రీడా మైదానంలో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సింహాద్రి ఈడీ సమీర్‌శర్మ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థలోని వివిధ విభాగాల జీఎంలు, ఏజీఎంలు, ఉద్యోగులు పాల్గొన్నారు. విశాఖ ఫార్మాసిటీలోని కమర్షియల్ హబ్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెసెప్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ డాక్టర్ మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధరరావుభక్షి, ఉద్యోగులు పాల్గొన్నారు.

లంకెలపాలెం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లంకెలపాలెం హైస్కూల్‌లో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ ఎం.అప్పారావు జెండాను ఆవిష్కరించారు.


అనకాపల్లిలోని వైసీపీ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్

సబ్బవరం మండలంలో...

సబ్బవరం : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను వివరించారు. ఎంపీడీవో కార్యాలయం ఎంపీపీ బోకం సూర్యకుమారి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.చిన్నికృష్ణ, పోలీసు స్టేషన్‌లో సీఐ రామచంద్రరావు, పీఎస్‌సీఎస్ కార్యాలయంలో పర్సన్ ఇన్‌చార్జి గండి దేముడు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ జిలానీబేగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్, ప్రభుత్వ హైస్కూల్‌లో హెచ్ఎం తిరుపతిరావు, ఆరిపాక జెడ్పీహెచ్ఎస్‌లో వైస్ ఎంపీపీ ఝాన్సీలక్ష్మీరాణి, ఎంఈవో రవీంద్రబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే, సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయంలో వీసీ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రతి పౌరుడు తన బాధ్యతలను నిర్వర్తిస్తే దేశం మరింత పురోభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవార్ల ఆలయాల్లో విశేష పూజలు


నూకాంబిక ఆలయంలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని పలు అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూకాంబిక ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే సతకంపట్టు కనకదుర్గమ్మ, గౌరీ పంచాయతన, సంతోషిమాత, సర్వకామదాంబ, కన్యకాపరమేశ్వరీ ఆలయాల్లో అమ్మవార్లను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఇదిలావుంటే, ఇక్కడి గౌరీ పంచాయతన ఆలయంలో శుక్రవారం రాత్రి గౌరీ పరమేశ్వరుల ఊంజల్‌సేవను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు అంపోలు గోపాలకృష్ణ శర్మ, శేషు వేదమంత్రాల మధ్య కొణతాల జగన్నాథనాయుడు, జగదీశ్వరి దంపతులు ఊంజల్ సేవ జరిపారు. గురజాడ మధుసూదన్ ఆలపించిన అన్నమయ్య గానామృతం ఆకట్టుకుంది.

బొర్రమ్మ గెడ్డ వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సబ్బవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అనకాపల్లి- ఆనందపురం జాతీయ రహదారి చిన్నయ్యపాలెం బొర్రమ్మ గెడ్డవద్ద గల ముళ్ల పొదల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శుక్రవారం లభ్యమైంది. అటుగా ప్రయాణించేవారు గుర్తించి 112 నంబర్‌కు కాల్ చేయడంతో తొలుత పెందుర్తి పోలీసులు విచ్చేసి పరిశీలించారు. తమ పరిధి కాదని సబ్బవరం పోలీసులకు వారు సమాచారం ఇవ్వడంతో సీఐ జి.రామచంద్ర రావు, ఎస్ఐ దివ్య సిబ్బందితో వెళ్లారు. ముళ్ల పొదల్లో ఉన్న మృతదేహాన్ని బయటకు తీయించారు. శరీరం బాగా ఉబ్బిపోయి గుర్తు పట్టిలేని విధంగా ఉండి, దుర్వాసన వెదజల్లుతోంది. మృతుడి నిక్కరు, తెలుపు రంగు బని యన్, చేతికి రాగి కడియం ధరించి ఉన్నాడు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇతడు మృతిచెంది నాలుగైదు రోజులు అయి ఉంటుందని వివరించారు. అయితే ఒక బిచ్చగాడు ఈ ప్రాంతంలో వారం రోజుల క్రితం తిరుగాడేవాడని, ప్రస్తుతం కనిపించడం లేదని స్థానికులు తెలిపారన్నారు. మృతుడి వయస్సు 40 నుంచి 45 ఏళ్లు ఉండవచ్చునన్నారు. దర్యాప్తులో పూర్తి వివరాలు తేలాల్సి ఉందని తెలిపారు. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీలో భద్రపరుస్తామని, మూడు రోజుల తరువాత పోస్టుమార్టం చేయిస్తామని సీఐ వివరించారు. ఈ ఘనపై కేసు నమోదు చేయనున్నామన్నారు.

లారీ ఢీకొని ఫార్మా ఉద్యోగి మృతి

లంకెలపాలెం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : లారీ ఢీకొన్న ప్రమాదంలో ఫార్మాసిటీ ఉద్యోగి మృతి చెందారు. లంకెలపాలెం నుంచి ఫార్మాసిటీకి వెళ్లే మార్గంలో స్థానిక ఏలేరు కాలువ సమీపంలో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకొంది. ఇందుకు సంబంధించి పరవాడ సీఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాలివి. కృష్ణాజిల్లా మునునూరు మండలం అకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుత్తా జానకిరామారావు (52) ఫార్మాసిటీలో గల వసుధ పరిశ్రమ యూనిట్-2లో ఇంజనీరింగ్ విభాగంలో హెచ్‌వోడీగా పనిచేస్తున్నారు. గత కొంత కాలంగా అగనంపూడి దరి శనివాడలో కుటుంబ సభ్యులతో నివాసముంటున్నారు. రోజు మాదిరిగా తన ఎలక్ట్రికల్ స్కూటీపై విధులకు బయల్దేరారు. ఏలేరు కాలువ దాటిన తర్వాత ముందు వెళుతున్న లారీని తప్పించే క్రమంలో వాహనం అదుపు తప్పి రోడ్డుపై పడ్డారు. ఈక్రమంలో లారీ ముందు చక్రం అతనిపై నుంచి వెళ్లడంతో సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. మృతినికి భార్య దివ్య, కుమార్తె ఉన్నారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కలెక్టరేట్‌లో జాతీయ జెండా వందనం చేస్తున్న ఐటీడీఏ ఇన్‌చార్జ్ పీవో, జేసీ డాక్టర్.అభిషేక్ గౌడ


జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరిస్తున్న ఎస్పీ అమిత్ బర్దార్


రెడ్ క్రాస్ సొసైటీలో పతాకావిష్కరణ చేస్తున్న సహాయ కలెక్టర్ సాహిత్

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

పాడేరురూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం పాడేరులో శుక్రవారం 79వ స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎంజే అభిషేక్ గౌడ అల్లూరి విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వివరించారు. జేసీతో పాటు సహాయ కలెక్టర్ సాహిత్ చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. డీ ఆర్వో కె.పద్మలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ ఇన్‌చార్జ్ పీవో, జేసీ డాక్టర్ ఎంజే.అభిషేక్ గౌడ పతాకావిష్కరణ చేసి గౌరవవందనం చేశారు. ముందుగా ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న స్వా తంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, గాంమల్లుదొర, భగవాన్ బిర్సాముండ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్, ఐటీడీఏ లోని అధికారులు శ్రీనివాస్ కుమార్, రాజశేఖర్, నాగేశ్వరరావు, సీతా రాం తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అమిత్ బర్ధర్ పతాకావిష్కరణ చేపట్టారు. చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశా రు. ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వరరాజు పతాకావిష్కరణ చేసి క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులందించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యాయలం వద్ద సహాయ కలెక్టర్ కె.సాహిత్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు, కార్యదర్శి జి.గౌరీశంకరరావు, కోశాధికారి సూర్యారావు, బొర్రా నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. పాడేరు మేజర్ పంచాయతీ కా ర్యాలయంలో సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి పతాకాన్ని ఆవిష్కరించారు. సీఐ కార్యాలయం వద్ద సీఐ డి.దీనబందు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ ఎల్.సురేశ్, ఎంపీడీవో కార్యాల యం వద్ద ఎంపీడీవో జె.తేజరతన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.చిట్టిబ్బాయి, ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ హేమలతాదేవి, కోర్టు, ఐసీడీఎస్ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం, ఎన్ఆర్ ఈజీఎస్ కార్యాలయం, అటవీశాఖ కార్యాలయం, శాఖా గ్రంథాలయం, ఆర్టీసీ డిపో తదితరచోట్ల పతాకావిష్కణ చేపట్టారు. జీసీసీలో జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాడేరులోని పూర్ణ పుష్కలాంబ అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువైన మహాలక్ష్మి దేవినిస్వాతంత్ర్య దినోత్సవం, శ్రావణ శుక్రవారాన్ని పురష్కరించుకుని వాసవీ క్లబ్ మహిళలు 1,500 గాజులతో భరత మాతగా అలంకరించారు.


జీసీసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న శ్రావణ్‌కుమార్


చింతపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనుషదేవి

చింతపల్లిలో ...

చింతపల్లి: స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, ఫారెస్టు డివిజన్ కార్యాలయంలో డీఎఫ్‌వో వైవీ నరసింహరావు, పోలీసు స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి. వినీత, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎ. ఆనందరావు, మండల పరిషత్‌లో ఎంపీపీ కోరాబు అనుషదేవి, జీసీసీ కార్యాలయంలో డీఎం బుక్కా వెంకటేశ్, ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నీలవేణి, ఐసీడీఎస్ కార్యాలయంలో సూపరింటెండెంట్ శర్మ జెండా వందనం చేశారు. బాలికలు, బాలుర ఆశ్రమ పాఠశాల-1,2లో హెచ్‌ఎంలు బీఎస్ఎన్ పడాల్, సాగిన రామరాజుపడాల్, ఏపీఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామేశ్వరం, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ భారతి, జడ్పీ హైస్కూల్‌లో ఏఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మి, తాజంగి కేజీబీవీలో ప్రిన్సిపాల్ సుమమాధురి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దురియా పుష్పలత, పాత బస్‌స్టాండ్‌లో కాంగ్రెస్ నేత కంకిపాటి వీరన్నపడాల్ జెం డాను ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఏఎంసీ చైర్మన్ కిల్లో ఊర్మిళ, ఎంపీడీవో సీహెచ్. సీతామహాలక్ష్మి, ఎంఈవో వీబీవీవీ ప్రసాద్, ఎంఈవో-2 గెమ్మెలి బోడం నాయుడు, పీడీ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


అనంతగిరి తహసీల్దార్ కార్యాలయంలో...

అనంతగిరిలో..

అనంతగిరి: మండల పరిషత్ వద్ద ఎంపీపీ శెట్టి నీలవేణి, జడ్పీటీసీ గంగరాజు, సర్పంచ్ రూతు, రెవెన్యూ కార్యాలయం తహసీల్దార్ వీరభద్రచారి, గిరిజన బాలికల-2లోని హెచ్‌ఎం మంగమ్మ, కొత్తవలస బాలురు పాఠశాలలో హెచ్‌ఎం అప్పలస్వామి జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంఈవో కిల్లో బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.


సీలేరులో జెండాకు అసిస్టెంట్ కమాండెంట్ అశోక్ వందన సమర్పణ

డుంబ్రిగుడలో..

డుంబ్రిగుడ: రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ త్రివేణి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పాపినాయుడు జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు.


డుంబ్రిగుడలో జెండాను ఎగరవేస్తున్న తహసీల్దార్ త్రివేణి

ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ శాఖ స్టాల్


వేడుకల్లో ఏర్పాటు చేసిన పోలీస్‌శాఖ స్టాల్

పాడేరు: జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన స్టాళ్లను ఏర్పాటు చేయడం సహజం. కానీ, ఈసారి పోలీస్ శాఖ సైతం స్టాల్‌ను ఏర్పాటు చేయడం ప్రథమం. గిరిజన ప్రాంతాల్లో పోలీసు శాఖ అందిస్తున్న సేవలపై చిత్రాలు, వీడియోలతో పాటు, గంజాయి రహిత కార్యక్రమాలు, నేర నియంత్రణకు సీసీ కెమెరాలు, డ్రోన్, సాంకేతికత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.


కొయ్యూరులో..

కొయ్యూరులో

కొయ్యూరు: ఎందరో త్యాగమూర్తుల త్యాగానికి ప్రతి ఫలంతో మనం స్వాతంత్ర్య జీవనం సాగిస్తున్నామని ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఎంపీడీవో ప్రసాదరావు తహసీల్దారు ఎస్ఎల్‌వీ ప్రసాద్ తో పాటు పలువురు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంపీడీవో, తహసీల్దార్ కా ర్యాలయాల్లో నిర్వహించి మాట్లాడారు. మంప పోలీస్ స్టేషన్లు ఆవరణలో ఎస్ఐలు కిషోర్‌వర్మ, శంకరరావులతో కలసి సీఐ వెంకటరమణ పతాకావిష్కరణ చేశారు. రాజేంద్రపాలెం పీహెచ్‌సీలో వైద్యాధికారి హేమంత్, నడింపాలెం, బట్టపణుకుల సచివాయాల వద్ద కూటమి నేతలు సర్పంచ్‌లు, చిట్టింపాడులో జడ్పీటీసీ వారా నూకరాజు, చుట్టుబంధలో ఏఎంసీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, డౌనూరులో ఎంపీటీసీ బిడజాన అ ప్పారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంఈవో రాంబాబు, వైస్ ఎంపీపీలు అంబటి నూకాలమ్మ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నేతలు తోట దొరబాబు, సుమర్ల సాంబశివ, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.


జీకే వీధిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సీఆర్‌పీఎఫ్, పోలీసు అధికారులు

జీకేవీధిలో..

గూడెంకొత్తవీధి: స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దుర్గేశ్ కుమార్ రాయ్, సీఐ వర ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోయిన కుమారి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అన్నాజీరావు జెండా ఎగురవేశారు. ఏకలవ్య పాఠశాలలో ఎంవీ రమణ, బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం పల్లవి, ఐసీడీఎస్‌లో వలసమ్మ, పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ సుభద్ర పతాకావిష్కరణ చేశారు.

జడ్పీటీసీ మాజీ సభ్యురాలికి సత్కారం

చింతపల్లి: మావోయిస్టుల చేతిలో మృతి చెందిన దివంగత జడ్పీ వైస్ చైర్మన్ ఉగ్రంగి సోమలింగం భార్య, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కల్యాణి సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి.వినీత, సీఐ ఎం. వినోద్ బాబు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సై లు వెంకటేశ్వర రావు, వెంకట రమణ పాల్గొన్నారు.


జడ్పీటీసీ మాజీ సభ్యురాలు కల్యాణి సన్మానిస్తున్న సీఆర్‌పీఎఫ్ ఏసీ వినీత, సీఐ వినోద్‌బాబు

హుకుంపేట/ పెదబయలులో..

హుకుంపేట/పెదబయలు: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కూడా రాజుబాబు, పోలీసు స్టేషన్‌లో సీఐ నాయుడు, ఆర్‌టీవో కార్యాయలంలో శ్రీధర్, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సౌజన్య, గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం జెండా ఎగరవేశారు. పిల్లలకు బహుమతులు అం దించారు. గిరిజన నృత్యం థింసాతో సందడి చేశారు. పెదబయలులో ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.


పాడేరు పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

సీలేరులో..

సీలేరు:స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అశోక్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకరరావు, జడ్పీ ఉన్నత పాఠశాలలో నాగ భూషణం, ఆశ్రమ పాఠశాలలో నాగశకుంతల, డీఏవీ పాఠశాలలో కిరణ్ కుమార్, ఏపీఆర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, చింతపల్లి క్యాంప్ యూపీ స్కూల్‌లో భగీరథి, పీహెచ్‌సీలో వైద్యాధికారి మస్తాన్ వల్లి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎస్సై రవీంద్ర పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల పరిషత్, రెవెన్యూ, తదితర ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, సీఆర్‌పీఎఫ్ బేస్ క్యాంప్, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీపీ ఎ.సీతమ్మ, ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి, తహసీల్దార్ శంకరరావు, ఎంఈవో కృష్ణమూర్తి , వైస్ ఎంపీపీ సత్యనారాయణ, పాల్గొన్నారు.


హుకుంపేట మండల పరిషత్ కార్యాలయంలో


పెదబయలులో..


ముంచంగిపుట్టులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, అధికారులు

వీరుల త్యాగాలు మరువొద్దు

» ఆర్టీసీ జోన్ చైర్మన్ దొన్నుదొర

అరకులోయ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సాధనలో అశువులు బాసిన త్యాగధనులకు మరువకూడదని టీడీపీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి, విజయనగరం ఆర్టీసీ జోన్ సియ్యారి దొన్నుదొర అన్నారు. రవ్వలగుడ గిరిజన సంక్షేమాశ్రమోన్నత బాలుర పాఠశాలలో హెచ్‌ఎం టి.నాగేశ్వరరావు జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ దాసుబాబు, ఎంఈవో త్రినాధరావు ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ 200 ఏళ్లపాటు దేశాన్ని దోచుకున్న బ్రిటీష్ పాలకులను తరిమికొట్టేందుకు అనేకమంది ప్రాణత్యాగం చేశారు. భగత్‌సింగ్, సుభాస్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి పోరాట యోధుల పోరాటాలనుప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అలాగే, విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. మండలంలోని టీడబ్ల్యూ ఆశ్రమోన్నత పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా చేపట్టారు. ఈ వేడుకల్లో టీడీపీ మండల అధ్యక్షుడు లకోయ్ మహాదేవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొరిబొరి లక్ష్మి, నాయకులు శెట్టి బాబూరావు, జనసేన నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న దొన్నుదొర


రవ్వలగుడ పాఠశాలలో జాతీయ పతాకంతో విద్యార్థుల విన్యాసాలు

ఘాట్‌రోడ్లలోనూ ఉచిత ప్రయాణం

ద్వారకా బస్‌స్టేషన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఘాట్ రోడ్లలో రాకపోకలు సాగించే బస్సుల్లో కూడా స్త్రీశక్తి పథకం వర్తింపజేసేందుకు ప్రభుత్వం శుక్రవారం ఈ నిర్ణయం తీసుకుని, అన్ని జిల్లాల ఆర్టీసీ అధికారులకు ఉత్తర్వులు జారీచేసింది. శనివారం మొదటి షెడ్యూల్ నుంచి అమలు చేయాలని పేర్కొంది. ఘాట్‌రోడ్డులో ప్రయాణించే బస్సుల్లో సీటింగ్ కెపాసిటీ మేరకే ప్రయాణికులను అనుమతించాలని, అంతకు మించి డిమాండ్ ఉంటే అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించింది. విశాఖ రీజియన్‌లో సింహాచలం, యారాడ, కైలాసగిరి, పాడేరు, అరకు, భద్రాచలం ఘాట్ రూట్లలోకూ పథకం వర్తిస్తుందని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ వెల్లడించారు.

పారిశ్రామిక వెలుగులు

... 5వ పేజీ తరువాయి

అందిస్తున్నామని తెలిపారు. ఉచిత ఇసుక విధానంతో ఆరంగంలోని కార్మికులకు మేలు జరిగిందన్నారు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక పీ4 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సామాజిక అభివృద్ధికి సహకరించాలన్నారు. జిల్లాలో గణనీయంగా పారిశ్రామికాభివృద్ధి జరుగుతోందని 130 భారీ, మెగా పరిశ్రమలను రూ.45 వేల కోట్లతో స్థాపించామన్నారు. ఇప్పటికే 71 వేల మందికి ఉపాధి లభించిందని, మరో 2.88 లక్షల కోట్ల పెట్టుబడులతో 44 భారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయన్నారు. గత ఏడాది జిల్లాలో రూ.207.87 కోట్ల పెట్టుబడులతో 5,999 సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పారన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలనే నినాదంతో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు కృషి జరుగుతోందన్నారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాల శకటాలను, స్టాళ్లను మంత్రి తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, డీఆర్వో సత్యనారాయణరావు, ఆర్డీఓలు షేక్ ఆయిషా (అనకాపల్లి), వీవీ రమణ (నర్సీపట్నం), గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, అర్బన్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

కొత్తూరు: స్వాతంత్ర్య వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. రవాణా శాఖ శకటానికి ప్రథమ బహుమతి లభించగా, డీఆర్‌డీఏ శకటానికి ద్వితీయ బహుమతి, పౌర సరఫరా, ఫుడ్ సేఫ్టీ, వెయిట్స్ అండ్ లీగల్ మెట్రాలజీ, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖల శకటాలను తృతీయ బహుమతులు లభించాయి. చిన్నారులు వివిధ వేషధారణలతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

హ్యాపీ జర్నీ

... 5వ పేజీ తరువాయి

ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు పథకాన్ని అమలుచేయడంతో మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అనకాపల్లిలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన అనంతరం ఆర్టీసీ డీపీటీవో వి.ప్రవీణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి అనిత మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్త్రీశక్తి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఐదు రకాల బస్సుల్లో ప్రయాణం ఉచితమన్నారు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేసే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి స్త్రీశక్తి పథకాన్ని అమలుచేశారన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి, డీపీటీవో ప్రవీణ, మహిళా కండక్టర్, డీఎస్పీ శ్రావణిని ఎమ్మెల్యే కొణతాల సత్కరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, హౌసింగ్‌బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆయకట్టుకు ఊపిరి

... 5వ పేజీ తరువాయి

ప్రవహిస్తోంది. జంపపాలెం, ఎలమంచిలి, రామారాయుడుపాలెం, సోమలింగపాలెం, కొత్తపాలెం, కట్టుపాలెం, ధర్మవరం ప్రాంతాల్లోని రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

ధైర్యంగా సాగుచేస్తాం



సాగునీటి కాలువ ఏళ్లుగా చెత్తతో నిండి పొలాలకు నీరందక ఇబ్బందులు పడ్డాం. కూటమి ప్రభుత్వం ముందుగానే పూడికతీత పనులు చేపట్టింది. ఆనకట్ట నుంచి పుష్కలంగా పొలాలకు సాగునీరు చేరుతోంది. ధైర్యంగా వ్యవసాయ పనులు చేపట్టా. రైతులంతా ఆనందంగా ఉన్నాం.

- గొలగాని సన్యాసినాయుడు. ఆయకట్టు రైతు

బుచ్చెయ్యపేటలో ఉద్రిక్తత

... 5వ పేజీ తరువాయి

మృతిచెందాడు. దీంతో యువకుడి మృతికి కారకులను అరెస్టు చేయాలంటూ ఐతంపూడి గ్రామస్థులు ఆందోళనకు దిగడంతో బుచ్చెయ్యపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని ఐతంపూడి గ్రామానికి చెందిన ముచ్చకర్ల కృష్ణమూర్తి (24)ని పోలీసులు గతంలో ఓ చోరీ కేసులో అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. బెయిల్‌పై వచ్చిన యువకుడు తీవ్ర మనస్తాపానికి గురై గడ్డి మందు తాగేశాడు. కుటుంబసభ్యులు కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. తనను అన్యాయంగా కేసులో ఇరికించారని, దీనికి ఇద్దరు పోలీసులు, గ్రామానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తులే కారణమంటూ మృతుడు ఓ లేఖ రాసి ఇచ్చాడని బంధువులు చెబుతున్నారు. వారికి మద్దతుగా గ్రామస్థులు నిందితులను అరెస్టు చేయాలని బుచ్చెయ్యపేట పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు సిద్ధమవడంతో గ్రామం మధ్యలో బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మృతదేహాన్ని ఐతంపూడి గ్రామ శివారులో ఉంచి, అతడి బంధువులు ధర్నా చేస్తున్నారు.

బూసిపుట్టుకు ఆర్టీసీ బస్సు సర్వీసు

పాడేరురూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) మారుమూల మావోయిస్టుల ప్రభావిత ప్రాంతమైన బూసిపుట్టు గ్రామానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసుతో పలు గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ ఎస్. దొన్నుదొర అన్నారు. ముంచంగిపుట్టు మండలం కుమడ పంచాయతీ కేంద్రం వరకు నడుస్తున్న ఆర్టీసీ బస్సును ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి బూసిపుట్టు వరకు పొడిగించారు. ఈ బస్సును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం టి.ఉమామహేశ్వరరెడ్డి, ఎస్పీ అమిత్ బర్దార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జానపద కళాకారుల చైర్మన్ వంపూరి గంగులయ్య, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, నేతలు కొట్టగుళ్లి సుబ్బారావు, సీఐ డి.దీనబం దు, ఎస్ఐ ఎల్.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.


బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

కొయ్యూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సిమెంట్ కాంక్రీట్ మిషన్ (అజాక్స్ మిషన్)తో ఉన్న లారీ గురువారం అర్ధరాత్రి రొంపుల ఘాట్‌రోడ్డులో ప్రమాదానికి గురైంది. రోడ్డు దిగుతుండగా చినకాట్రగెడ్డ గ్రామ సమీపంలో ఇంజన్ నుంచి మంటలు చెలరేగటంతో లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన కాలువ నిర్మాణాలకు తీసిన గోతిలోకి దూసుకువెళ్లి తర్వాత కొండను ఢీకొట్టింది. అయితే, డ్రైవర్, క్లీనర్ లారీలోని నుంచి చాకచక్యంగా కిందకు దూకి ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకుని ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. అనంతరం లారీ క్యాబిన్ దిగువ ఇంజన్, లోపల భాగాలు పూర్తిగా మంటలకు ఆహుతయ్యాయి. అయితే, మంటలు ఆయిల్ ట్యాంక్‌కు విస్తరించకపోవటంతో పెను ప్రమాదం తప్పింది.


రొంపుల ఘాట్ రోడ్డులో ప్రమాదానికి గురైన లారీ

కొండచిలువ హతం

కొయ్యూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కొండ చిలువ గురువారం రాత్రి రావణాపల్లి పంచాయతీ తోటలూరు గ్రామంలోకి చొరపడింది. దీన్ని గుర్తించిన గ్రామస్థులు నిలువరించేందుకు ప్రయత్నించారు. అనంతరం అదృశ్యమైన ఆ కొండ చిలువ శుక్రవారం ఉదయం రావణాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల దరి జాతీయ రహదారి పక్కన కదలలేని స్థితిలో నడుం భాగంలో గాయమై ప్రత్యక్షమైంది. దీంతో యువత ఆ పామును హతమార్చారు.


అనకాపల్లిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో చిన్నారుల ధింసా నృత్యం



అనకాపల్లిలో జరిగిన వేడుకల్లో రెండో బహుమతి పొందిన డీఆర్‌డీఏ శకటం


స్వాతంత్ర్య వేడుకల్లో మూడో బహుమతి పొందిన సివిల్ సప్లయ్స్ శకటం


ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌కు మెడల్ అందజేస్తున్న హోంమంత్రి అనిత


రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఎస్పీ తుహీన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డీఆర్‌వో సత్యనారాయణ, హౌసింగ్ హెడ్ శ్రీనివాసరావు, ఎస్‌డీసీ మనోరమ, నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణ, అనకాపల్లి ఆర్డీవో షేక్ అయిషా, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రంజిత్, సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ జయప్రకాశ్, జిల్లా అటవీ శాఖాధికారి శామ్యూల్(ఎడమ నుంచి కుడి వైపు). చిత్రంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఉన్నారు.


రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న మెప్మా పీడీ సరోజిని, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ ఏడీ ఎం.శ్రీనివాస్, డ్వామా పీడీ పూర్ణిమాదేవి, జిల్లా రిజిస్ట్రార్ మన్మథరావు, జిల్లా రవాణాధికారి మనోహర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రామస్వామి, ఏపీఎంఐపీ డీఎంఐవో జీవీలక్ష్మి, కె.కోటపాడు మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ ఎస్.అప్పలరాజు, కె.కోటపాడు ఎస్ఐ ధనుంజయ్ (ఎడమ నుంచి కుడి వైపు)

మురిసిన మువ్వన్నెల జెండా

స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో వాడవాడలా వేడుకలు జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు.

వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

నర్సీపట్నం నియోజకవర్గంలో...

నర్సీపట్నం/నర్సీపట్నం అర్బన్/మాకవరపాలెం/నాతవరం/గొలుగొండ/కృష్ణాదేవిపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో వీవీ.రమణ జాతీయ జెండా ఎగురవేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి జెండా ఎగురవేశారు. 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, కమిషనర్ సరేంద్ర పాల్గొన్నారు. నర్సీపట్నం కోర్టు సముదాయంలో న్యాయమూర్తి షియాజ్‌ఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ రామారావు, డీఎఫ్‌వో శామ్యూల్, రేంజ్ అధికారి కేవీ రాజేశ్వరరావు, ఎంపీడీవో కె.ఉషశ్రీ, ఎంఈవోలు తలుపులు, నాగేంద్ర, సూపరింటెండ్ రమణబాబు, ఏఈలు నారాయణరెడ్డి, నాయుడు వారి కార్యాలయాల ఆవరణలో జెండా ఆవిష్కరించారు. అలాగే ప్రైవేటు


57 అడుగుల జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న చింతకాయల విజయ్


మునిసిపల్ కార్యాలయం వద్ద జెండా వందనం

కళాశాలల్లో కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు ఎ.గిరిబాబు, కె.సతీశ్, బి.దొరబాబు, జి.సత్యవతి, ఎన్ఎస్‌జీ.దొరబాబు, సత్తిబాబు, బాబ్జీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కాగా, పెదబొడ్డేపల్లి వంతెన దగ్గర అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 54 అడుగుల ఎత్తులో భారీ జాతీయ పతాకాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆవిష్కరించారు. కౌన్సిలర్లు చింతకాయల రాజేశ్, చింతకాయల పద్మావతి, మాజీ ఎమ్మెల్సీ రఘువర్మరాజుతో కలిసి అల్లూరి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, జడ్పీటీసీ సభ్యులు సుకల రమణమ్మ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. గొలుగొండ మండలంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మేరీరోజీ, ఎంపీపీ జి.మణికుమారి, కృష్ణాదేవిపేట ఎస్ఐ వై.తారకేశ్వరరావు, అటవీ రేంజర్ కె.శ్రీనివాసరావు డీఆర్‌వో సత్యనారాయణ, సెక్షన్ అధికారి రమణ, ఎంఈవో-2 జి.కృష్ణప్రసాద్, వైద్యులు గాయత్రి, జ్యోతి తదితరులు జెండా ఆవిరష్కరణ చేశారు. మాకవరపాలెం మండలంలోని తహశీల్దార్ వెంకటరమణ, ఈపీడీసీఎల్ ఏఈ బాలకృష్ణ, వైద్యాధికారి సీతమహాలక్ష్మి, ఎంపీపీ ఆర్.సర్వేశ్వరరావు, పలు కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు మోహనరావు, జీవన్‌రాయ్, పయనీర్ కంపెనీ వైస్ చైర్మన్ కృష్ణాయాదవ్ జెండాలను ఎగురవేశారు. నాతవరం మండలంలో తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీపీ ఎస్.లక్ష్మణమూర్తి, ఎస్ఐ సిహెచ్.భీమరాజు, ఎంఈవోలు బ్రహ్మాజీ, కె.వరహాలబాబు, కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎ.మాణిక్యం, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన ఇన్‌చార్జి వీరసూర్యచంద్ర. టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ ఎంపీపీ ఎస్.సన్యాసిదేముడు, సీతారామ్మూర్తి, నాయకులు బి.సూరిబాబు, శెట్టి లోవ తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.


వడ్డాదిలో జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతం ఆలపిస్తున్న ఎమ్మెల్యే రాజు

చోడవరం నియోజకవర్గంలో...

చోడవరం/రావికమతం/రోలుగుంట/బుచ్చెయ్యపేట: చోడవరంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పలు విద్యా సంస్థల్లో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లునాయుడు, పెదబాబు, మత్స్యరాజు, సిరిపురపు రమేష్, ఎర్రంశెట్టి చిన్న, సకురు కోటేశ్వరరావు, డి.వెంకట అప్పారావు, నేమాల హరి, కొట్టాపు రూపాదేవి పాల్గొన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో శాంతారాం, ఏవో షిలారి, ఉపాధి ఏపీవో చంద్రకళ, సీహెచ్‌సీ వైద్యాధికారులు సిరికి దినేశ్, అటవీ శాఖ రేంజర్ వీవీ రవివర్మ, సీఐ అప్పలరాజు, విశాఖ డెయిరీ డైరెక్టర్ దాడి పవన్‌కుమార్, యూనిట్ మేనేజర్ రాము తదితరులు జెండా ఆవిష్కరించారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో జరిగిన వేడుకల్లో కార్మిక, రైతు సంఘ నేతలు భాస్కరరావు, రామునాయుడు, సూరిబాబు, డి.తాతారావు పాల్గొన్నారు. సీడీసీ చైర్మన్ ఎస్.శ్రీనివాసరావు తన కార్యాలయం వదద జెండా ఎగురవేశారు. వైసీపీ కార్యాలయం వద్ద వేడుకల్లో ఎంపీపీ గాడి కాసు, నాయకులు ఏడువాక సత్యారావు, బైన ఈశ్వరరావు, దేవరపల్లి సత్య పాల్గొన్నారు. రావికమతం మండలంలో ఎంపిపీ పైల రాజు, తహశీల్దార్ అంబేడ్కర్, ఎంపీడీవో సీతారామస్వామి, ఎంఈవో-2, బ్రహ్మాజీ, ఎస్ఐలు ఎం.రఘువర్మ, ఎం.శ్రీనివాస్ తదితరులు వాఇ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. అలాగే జనసేన ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు, నాయకులు కోట నీలవేణి, కోమటి శంకరావు, కోమటి రామలక్ష్మి, గంజి మంగ, వజ్రపు లీలా, కోన లోవరాజు, గొర్లె రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రోలుగుంట మండలంలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, తహశీల్దార్ నాగమ్మ, ఎస్ఐ రామకృష్ణారావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కాగా, బుచ్చెంపేట గ్రామ సచివాలయంలో కార్యదర్శి విజయ్‌కుమార్ రాకపోవడంతో వేడుకలను నిర్వహించలేదని గ్రామస్థులు తెలిపారు. బుచ్చెయ్యపేట మండలంలోని వడ్డాది కళాశాల ఆవరణలోఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ప్రిన్సిపాల్ చిన్నారావు పాల్గొన్నారు. అలాగే ఎంపీపీ డి.నాగేశ్వరిదేవి, తహశీల్దార్ ఎం.లక్ష్మి, ఎంపీడీవో భానోజీరావు, ఎంఈవో-2 విశ్వేశ్వరరావు తదితరులు వారి కార్యాలయాల వద్ద జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు గూనూరు మల్లునాయుడు, దొండా నరేశ్ పాల్గొన్నారు.



మాడుగులలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

మాడుగుల నియోజకవర్గంలో...

మాడుగుల/కె.కోటపాడు/దేవరాపల్లి/చీడికాడ: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, ప్రభుత్వాస్పత్రి వద్ద ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఎంపీపీ రాజారాం, తహశీల్దార్ రమాదేవి, ఏఎంసీ ఎక్సైజ్ సీఐ ఉపేంద్ర, ఎస్ఐ నారాయణరావు, ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పడాల కొండలరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్.సన్యాసిరావు, కార్యదర్శి పుప్పాల రమేశ్, నాయకులు లక్ష్మీనారాయణ, లెక్కల కాశిబాబు తదితరులు జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. కె.కోటపాడు మండలంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, తహశీల్దార్ భుజంగరావు, 50 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, ప్రొఫెసర్ సి.ప్రేమానందం వారి కార్యాలయాలు, సంస్థల వద్ద జెండాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో సాంబశివరావు, ఎంఈవోలు కె.సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్, డాక్టర్ ఖాశీం పాల్గొన్నారు. దేవరాపల్లి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం జాతీయ గీతాలను ఆలపించారు. తహశీల్దార్ లక్ష్మీదేవి, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మీ, జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం జాతీయ జెండాలను ఎగరవేశారు. కేజీబీవీ ఎస్‌వో భువనమాధురి ఆధ్వర్యంలో విద్యార్థులు విన్యాసాలు చేశారు. చీడికాడ మండలంలో ఎంపీపీ కురచా జయమ్మ తహశీల్దార్ కిశోర్‌లింకన్, ఎస్ఐ బి.సతీశ్, చీడికాడ సర్పంచ్ గాలి సామాలమ్మ వారి కార్యాలయాలు, సంస్థల వద్ద స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమసుందర్రావు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఐ బి.కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ కె.రామారావు, కార్యదర్శి ఎ.సన్యాసిరావు పాల్గొన్నారు.

చోడవరం సహకార సంఘం త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

చోడవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా గూనూరు మూలినాయుడు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సంఘం చైర్‌పర్సన్‌గా మూలినాయుడు, పర్సన్‌లుగా దాడి అప్పారావు, కుర్రు సూర్యప్రకాశరావులతో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు మల్లునాయుడు, పెదబాబు, సిరిపురపు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా బాబులునాయుడు బాధ్యతలు


చైర్‌పర్సన్ నాయుడును అభినందిస్తున్న నాయకులు

రోలుగుంట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రోలుగుంట పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా సుర్ల బాబులునాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాబులునాయుడుతో పాటు యర్రంశెట్టి వెంకటరమణ, బుంగా అప్పారావలను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన వారిని టీడీపీ మండల అధ్యక్షుడు పంచాడ చంద్ర ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అభినందించారు. పీఏసీఎస్‌ను అభివృద్ధి బాటలో నడిపిస్తామని, రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని ఈ సందర్భంగా బాబులునాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సుర్ల రామకృష్ణ, జి.చంద్రమౌళి, బి.రాజు, పి.శ్రీనివాసరావు, రెడ్డి నారాయణరావు, పి.బుల్లిబాబు, కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

నర్సీపట్నం హెచ్‌ఎంకు షోకాజ్

నర్సీపట్నం: స్థానిక జడ్పీహెచ్ స్కూల్ హెచ్‌ఎం రత్నంకు ఎంఈవో-2 నాగేంద్ర షోకాజ్ నోటీసు ఇచ్చారు. మధ్యాహ్నం భోజన పథకం గుడ్డు కూరలో చీమల మందు కలిపారన్న ప్రచారంపై సోమవారం పిల్లలను విచారణ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

మహిళల మోములో ఆనందోత్సాహం

పండుగలా స్త్రీ శక్తి పథకం ప్రారంభం

నర్సీపట్నం/చోడవరం/కె.కోటపాడు/మాడుగుల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఉచిత ప్రయాణం బస్సు ఎక్కిన మహిళల మోములో ఆనందోత్సాహం వెల్లివిరిసింది. ఎన్నికల హామీలో భాగంగా సీఎం చంద్రబాబు స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం బస్సు పథకం ప్రవేశ పెట్టడం హర్షనీయమని వారు అభిప్రాయపడ్డారు. నర్సీపట్నంలో 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్, చోడవరంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, కె.కోటపాడులో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాడుగులలో ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు.

నర్సీపట్నంలో జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ గుర్తింపు కార్డు చూపించి విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ బస్సులో తొలి ఫ్రీ ఫెయిర్ టిక్కెట్‌ను తీసుకున్నారు. తర్వాత విశాఖపట్నం వెళ్లడానికి ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.


బస్సులో మహిళలతో పాటు ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే బండారు



బస్‌ను ప్రారంభిస్తున్న చోడవరం ఎమ్మెల్యే రాజు

అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమం ప్రారంభించిన అనంతరం, ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ఎమ్మెల్యే రాజుతో పాటు టీడీపీ నాయకులు కొంతమేర ప్రయాణించారు. అనంతరం కండక్టర్ మహిళకు ఇచ్చిన జీరో టికెట్‌ను ఎమ్మెల్యే అందించారు. మహిళలంతా ఈ పథకాన్ని స్వాగతిస్తూ నినాదాలు చేశారు.

కె.కోటపాడులో స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించిన అనంతరం, బస్సులో ప్రయాణికులకు మిఠాయిలు పంచి పెట్టారు. బస్‌లో చౌడువాడ వరకు టీడీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే బండారు ప్రయాణం చేశారు.

అలాగే మాడుగుల బస్టాండ్ ఆవరణలో స్త్రీ శక్తి ఉచిత బస్సును ఏఎంసీ చైర్‌పర్సన్ పుప్పాల అప్పలరాజు ప్రారంభించారు. అనంతరం మహిళలు ఆధార్ కార్డు లేదా ఓటరు కార్డులను చూపి ఉచిత ప్రయాణం చేయవచ్చని మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మహిళలు ధన్యవాదాలు తెలిపారు.

ఆళ్లగడ్డ ప్రమాదంలో నాతవరం వాసి మృతి

నాతవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ వద్ద శుక్రవారం రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో నాతవరం మండలం గునుపూడి గ్రామానికి చెందిన పైల కుసరాజు (25) మృతి చెందారు. కుసరాజు హైదరాబాదులో డ్రోన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లి, తిరిగి హైదరాబాద్ వస్తుండగా జరిగిన ఈ ప్రమాదంలో ఆయన మరణించారు. కుసరాజు తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన మృతి వార్త తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.